## కరెంట్ అఫైర్స్

# 'గ్రేట్ గ్రీన్ వాల్'తో అడవుల పునరుద్ధరణ

## ఫ్రాన్స్‌లో లభ్యమైన వైట్ హైడ్రోజన్



- పర్యావరణహిత వైట్ హైడ్రోజన్ 92 ట్రిలియన్ డాలర్ల విలువ గల 46 మిలియన్ టన్నుల భారీ నిల్వలు ఫ్రాన్స్‌లోని మోసెల్లె ప్రాంతంలో లభ్యమయ్యాయి.
- జర్మనీలోని హెల్మ్‌హోల్ట్జ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ శాస్త్రవేత్తల ప్రకారం, నేచురల్ (సహజ) లేదా జియోలాజిక్ హైడ్రోజన్‌గా పిలిచే ఇది పర్వత ప్రాంతాల్లోని భూమి లోపలి పొరల్లో ఉండే అవకాశముంది.
- దీన్నిబట్టి ప్రధానంగా పైరినీస్, యూరోపియన్ ఆల్ప్స్, హిమాలయ శ్రేణుల్లో వీటి నిల్వలు ఉండవచ్చని భూగర్భ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

**శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయం:**

- శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో వైట్ హైడ్రోజన్ కీలకపాత్ర పోషిస్తుంది.

**సెర్పెంటైజేషన్ ప్రక్రియ:**

- భూమి లోపలి పొరల్లో ఉండే ప్రత్యేకమైన ఇనుప ఖనిజం (మాంటిల్ రాక్)తో నీరు చర్య జరిగినప్పుడు ఈ వైట్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది.
- అయితే మాంటిల్ రాక్ భూమి ఉపరితలం నుంచి చాలా లోతుల్లో ఉంటుంది. అక్కడ నీటి లభ్యత ఉండదు. భూమి టెక్టోనిక్ ప్లేట్స్ కదలికలు, ఖండాలు అంతర్భాగంలో పరస్పరం ఢీకొన్నప్పుడు కొన్నిసార్లు ఈ మాంటిల్ రాక్ పైకి వచ్చే ఆస్కారం ఉంటుంది.
- డ్రిల్లింగ్ ద్వారా వాటిని వెలికితీసి, నీటితో చర్య జరిపితే వైట్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ ప్రక్రియను సెర్పెంటైజేషన్ అని అంటారు.

**ప్రపంచ ఇంధన కొరత తీరానుందా..?**

- కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో నీరు రసాయన చర్యకు గురైనప్పుడు ఉత్పత్తయ్యే వాయువును వైట్ హైడ్రోజన్ అంటారు.
- ప్రస్తుతం కమర్షియల్ హైడ్రోజన్‌ను శిలాజ ఇంధనాలను ఉపయోగించి తయారు చేస్తున్నారు. దీనివల్ల పర్యావరణానికి హాని జరుగుతుంది. అందువల్ల గ్రీన్ ఫ్యూయల్‌గా పిలుచుకునే వైట్ హైడ్రోజన్ భారీ డిమాండ్ ఏర్పడింది.
- ప్రత్యేకించి ఏవియేషన్, స్టీల్ తదితర పరిశ్రమల్లో దీనికి డిమాండ్ ఉంది.

**వైట్ హైడ్రోజన్‌ను తొలిసారి ఎప్పుడు కనుగొన్నారు?**

- 1987లో ఆఫ్రికా దేశం మాలిలో వైట్ హైడ్రోజన్‌ను మొదటిసారి కనుగొన్నారు. అప్పటినుంచి అక్కడ వైట్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసి స్థానిక గ్రామానికి కావాల్సిన విద్యుత్తును అందిస్తున్నారు.
- అమెరికా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ తదితర దేశాల్లో గతంలోనే దీన్ని కనుగొన్నారు.
- ప్రపంచ ఇంధన కొరత తీర్చేంత పెద్దమొత్తంలో వైట్ హైడ్రోజన్ నిల్వల కోసం ఇప్పటికీ అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

**అసలేంటీ హైడ్రోజన్:**

- నీటితో పాటు ఎన్నోరకాల జీవపదార్థాల్లో హైడ్రోజన్ ఒక భాగంగా ఉంది.
- హైడ్రోజన్‌ను సహజ వాయువు, జీవద్రవ్యరాశి, అణుశక్తితోపాటు పునరుత్పాదక వనరులైన సౌర శక్తి, పవనశక్తి నుంచి కూడా ఉత్పత్తి చేయవచ్చు.
- ఆవర్తన పట్టికలో మొదటి మూలకం హైడ్రోజన్. ఇది అత్యంత తేలికైంది. అందుకే వాతావరణంలో పైకి చేరుతుంది. శుద్ధమైన స్థితిలో చాలా అరుదుగా ఉంటుంది.
- స్థిర ఉష్ణోగ్రత పీడనాల వద్ద రంగు, రుచి, వాసన లేని విషరహితమైన అలోహ స్థితిలో ఉంటుంది.

**హైడ్రోజన్ రకాలు:**

- ఉత్పత్తి ప్రక్రియ ఆధారంగా హైడ్రోజన్‌ను గ్రీన్ హైడ్రోజన్, పింక్ హైడ్రోజన్, బ్లూ హైడ్రోజన్, గ్రే హైడ్రోజన్, ఎల్లో హైడ్రోజన్‌లుగా వర్గీకరించవచ్చు.
- **గ్రీన్ హైడ్రోజన్:** నీటిని విద్యుత్తు విశ్లేషణకు గురిచేసి గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఈ ప్రక్రియలో నీటిఅణువు..హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విభజన చెందుతుంది. ఈ ప్రక్రియను పవన విద్యుత్తు లేదా సౌర విద్యుత్తుతో నిర్వహిస్తారు. ఫలితంగా కార్బన్‌డయాక్సైడ్ విడుదల జరగదు. అందుకే ఈ ఎంపిక శుద్ధమైనది.
- ప్రస్తుతం వాడుకలో ఉన్న హైడ్రోజన్‌ను రసాయన ప్రక్రియల ద్వారా శిలాజ ఇంధనాలు, బయోమాస్‌ను ఉపయోగించి ఉత్పత్తి చేస్తున్నారు. ఇందులో వాతావరణంలోకి ఎలాంటి కర్బన ఉద్గారాలు విడుదల కావు.
- **పింక్ హైడ్రోజన్:** గ్రీన్ హైడ్రోజన్ మాదిరిగానే పింక్ హైడ్రోజన్ కూడా విద్యుద్విశ్లేషణతో నీటిని విభజించడంతో తయారవుతుంది. అయితే ఇందులో అణుశక్తిని శక్తి వనరుగా ఉపయోగిస్తారు.
- **బ్లూ హైడ్రోజన్:** స్టీమ్ మీథేన్ రిఫార్మింగ్ లేదా ఆటోథర్మల్ రిఫార్మింగ్ ద్వారా సహజవాయువును విభజిస్తే హైడ్రోజన్, $CO_2$ ఏర్పడుతాయి. ఇలా ఏర్పడిన $CO_2$ని కూడా సంగ్రహించి నిల్వ చేస్తారు.
- **గ్రే హైడ్రోజన్ :** ఈ ప్రక్రియ దాదాపు బ్లూ హైడ్రోజన్ మాదిరిగానే సహజవాయువును హైడ్రోజన్, దివీ2గా విభజించడానికి ఉపయోగిస్తారు. కానీ $CO_2$ సంగ్రహణతో పాటు వాతావరణంలోకి విడుదలవుతుంది. ఈ విధానం చాలా ఏళ్లుగా ఆచరణలో ఉంది.
- **ఎల్లో హైడ్రోజన్:** గ్రీన్ హైడ్రోజన్ మాదిరిగానే నీటిని విద్యుత్తు విశ్లేషణ చేసి ఎల్లో హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తారు. అయితే ఇందులో పూర్తిగా సౌర విద్యుత్తును వినియోగిస్తారు.

**మిషన్ 2030 లక్ష్యాలు:**

- భారత్ నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రకారం, దేశంలో 2030 నాటికి దాదాపు 125 GW అనుబంధ పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో పాటు సంవత్సరానికి కనీసం 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.
- ఈ రంగంలో మొత్తం రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 6 లక్షల ఉద్యోగాలు కల్పించడం.
- శిలాజ ఇంధన దిగుమతుల వ్యయాన్ని రూ.లక్ష కోట్ల మేర తగ్గించడం.
- దాదాపు 5 మిలియన్ మెట్రిక్ టన్నుల వార్షిక గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల తగ్గింపు

## మాతృభాషలో విద్యపై యునెస్కో నివేదిక




- ప్రపంచంలో 40 శాతం మందికి మాతృభాషలో లేదా అర్థం చేసుకునే భాషలో విద్య అందడం లేదని యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ (జీఈఎం) బృందం వెల్లడించింది.
- బాలల వికాసంలో మాతృభాష ప్రభావాన్ని ప్రభుత్వాలు గుర్తిస్తున్నా విధానాల రూపకల్పనలో వెనుకబడ్డాయని అభిప్రాయపడింది.
- స్థానిక భాషల్లో ఉపాధ్యాయుల కొరత, మెటీరియల్ లేకపోవడం, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత మొదలైనవి ఈ పరిస్థితికి కారణాలని పేర్కొంది.
- 25వ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 'లాంగ్వేజెస్ మ్యాటర్స్: గ్లోబల్ గైడెన్స్ ఆన్ మల్టీలింగ్వల్ ఎడ్యుకేషన్' పేరుతో జీఈఎం ఈ నివేదికను విడుదల చేసింది.
- ''కొన్ని అల్ప, మధ్యాదాయ దేశాల్లో స్థానిక భాషల్లో విద్య అందని వారి సంఖ్య 90 శాతానికి పైగా ఉంటుంది. కొవిడ్ కారణంగా చదవడంలో, లెక్కలు చేయడంలో విద్యార్థుల ప్రతిభ తగ్గిపోయింది. వీరిలో స్థానిక భాషల్లో చదువుకునే వారి సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంది.
- పాఠశాలలో చదువు చెబుతున్న మాధ్యమం, ఇంట్లో మాట్లాడే భాష వేరుగా ఉన్నప్పుడు విద్యార్థులకు నష్టపోయే ముప్పు ఎక్కువగా ఉంటుంది. స్థానిక భాషల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులను సిద్ధం చేయడం, తగిన మెటీరియల్ రూపకల్పన, కాన్సెప్ట్ ఆధారిత కరికులం, బ్రిడ్జ్ కోర్సుల ద్వారా అన్ని వర్గాల విద్యార్థులకూ ఒకే జ్ఞానం అందించడానికి ప్రభుత్వాలు ప్రయత్నించాలి' అని నివేదికలో పేర్కొన్నారు.
- భారత ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈఎం)ను తీసుకొస్తున్న నేపథ్యంలో ఈ నివేదిక రావడం గమనార్హం. బహుళ భాషల్లో విద్యను అందించాలని, త్రిభాషా విధానాన్ని పాటించాలని ఎన్ఈఎం నిర్దేశిస్తుంది. జీఈఎం నివేదిక కూడా ఈ తరహా విధానాల అవసరాన్ని నొక్కిచెబుతుంది.

## శిష్టాచార్ స్క్వాడ్

- దేశ రాజధాని ఢిల్లీలో మహిళలకు బహిరంగ ప్రదేశాల్లో మరింత రక్షణ కల్పించేందుకు ఢిల్లీ ప్రభుత్వం శిష్టాచార్ స్క్వాడ్ పేరిట యాంటీ ఈవ్ టీజింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయనుంది.
- ఢిల్లీలోని ప్రతీ జిల్లాలో రెండు శిష్టాచార్ స్క్వాడ్‌లు విధులు నిర్వహిస్తుంటాయి.
- ఈ శిష్టాచార్ స్క్వాడ్'లో ఒక ఇన్‌స్పెక్టర్, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఎనిమిదిమంది కానిస్టేబుళ్లు, ఒక హెడ్ కానిస్టేబుల్ ఉంటారు.
- వీరిలో నలుగురు మహిళా సిబ్బందితో పాటు సాంకేతిక నిపుణత కలిగిన ఒకరు ఉంటారు.
- ఈ స్క్వాడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో కూడా ప్రయాణిస్తుంటారు. అలాగే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేవిధంగా వారిని మోటివేట్ చేస్తారు.
- దీన్ని 2017లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహిళలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన యాంటీ రోమియో స్క్వాడ్ నుంచి ప్రేరణ పొంది ఢిల్లీ ప్రభుత్వం ఈ శిష్టాచార్ స్క్వాడ్ కి శ్రీకారం చుట్టనుంది.
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మహిళలకు బహిరంగ ప్రదేశాల్లో రక్షణ కల్పించేందుకు, స్కూళ్లు, కాలేజీల బయట జరిగే ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయి.



## చైనా వాల్ తరహాలో భారత్ గ్రేట్ గ్రీన్ వాల్



- భారతదేశ సరిహద్దు వెంబడి ఒక భారీ గోడను గుజరాత్‌లోని పోర్‌బందర్ నుంచి ఢిల్లీలోని మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్ వరకు 1,400 కిలోమీటర్ల మేర పొడవున గ్రేట్ గ్రీన్ వాల్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్మించనుంది.
- ఆరావళి పర్వత శ్రేణిని పచ్చగా మార్చడం, సహజ అడవులను కాపాడటం, చెట్లు, మొక్కల పరిరక్షణ, వ్యవసాయ భూమి, నీటి వనరులను కాపాడటమే లక్ష్యంగా ఈ గోడను నిర్మించనున్నారు.
- ఇది గుజరాత్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు విస్తరించి ఉంటుంది. ఇది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా మాదిరిగా ఉండనుంది. ఇది మహాత్మాగాంధీ జన్మస్థలం, సమాధి స్థలాలను అనుసంధానిస్తుంది.
- ఇది రాజస్థాన్, హర్యానాలోని 27 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఆరావళి అటవీ పునరుద్ధరణ ప్రాజెక్ట్ లో భాగం.
- ఈ ప్రాజెక్ట్ ఆఫ్రికన్ యూనియన్‌కు చెందిన గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్ట్ నుంచి ప్రేరణ పొందింది.
- ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ. 7,500 కోట్లు.
- దీనికి కేంద్రం 78 శాతం, రాష్ట్రాలు 20 శాతం, అంతర్జాతీయ సంస్థలు 2శాతం నిధులు సమకూర్చనున్నాయి. ఈ ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- దీని వల్ల 1.15 మిలియన్ హెక్టార్లకు పైగా భూభాగంలో అడవుల పునరుద్ధరణ, చెట్లను నాటడం, వ్యవసాయ యోగ్యమైన భూమి, నీటి వనరుల పునరుద్ధరణ జరుగుతుంది.
- ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత 2030 నాటికి సుమారు 25 మిలియన్ హెక్టార్ల క్షీణించిన భూమిని పునరుద్ధరించాలనే లక్ష్యం నెరవేరడంతో పాటు దుమ్ము, కాలుష్యం తగ్గి భూగర్భ జలాలు పెరుగుతాయి.
- గ్రేట్ వాల్ ఆఫ్ చైనా: దీని పొడవు సుమారు 21,196 కి.మీ

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఏఏఐలో...

**ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 309
- పోస్టులు: జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్)
- అర్హతలు: బీఎస్సీ (ఫిజిక్స్, మ్యాథ్స్)/ ఏ విభాగంలోనైనా బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 24
- వెబ్‌సైట్: https://www.aai.aero

### యూపీఎస్సీలో...

**కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 111
- పోస్టులు: అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏఈ, సిస్టమ్ అనలిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 1
- వెబ్‌సైట్: https://upsconline.gov.in

### బామర్ లారీలో...

**మినీరత్న కంపెనీ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 13
- పోస్టులు: సీనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 18
- వెబ్‌సైట్: https://balmerlawrie.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ నాలెడ్జ్, ఆర్.ఆర్.బి : పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

# లుడ్డి నృత్య రూపకం ఏ రాష్ట్రానికి చెందినది?



1. ఢిల్లీ హైకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి ఎవరు?
   1. లీలా సేథ్ 2. గీత మిట్టల్
   3. హిమ కోహ్లి 4. ప్రతిభారాణి
2. అత్యధిక శాతంలో స్థిర తీర రేఖ కలిగి ఉన్న భారతీయ రాష్ట్రం ఏది?
   1. గోవా 2. పశ్చిమబెంగాల్
   3. కర్ణాటక 4. కేరళ
3. భారత రాజ్యాంగం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రూపంలో, కేంద్రంలో, రాష్ట్రంలోను ఎటువంటి పరిపాలనను అందిస్తుంది?
   1. పాక్షిక-సమాఖ్య విధానం
   2. ద్వంద్వ ప్రభుత్వ విధానం
   3. ఏకీకృత విధానం
   4. రాష్ట్రపతి రూపం
4. కాకోరి కుట్ర జరిగిన తేదీ ఏమిటి?
   1. 1925, ఆగస్టు 12
   2. 1925, ఆగస్టు 9
   3. 1930, ఆగస్టు 15
   4. 1925, ఆగస్టు 16
5. 'బిద్రీ' అనే అద్భుతమైన లోహ హస్తకళ ఏ రాష్ట్రానికి చెందినది?
   1. నాగాలాండ్ 2. అసోం
   3. గుజరాత్ 4. కర్ణాటక
6. ఐ.సి.సి. అంతర్జాతీయ మ్యాచ్ రిఫరీల ప్యానెల్లో నియమించిన మొదటి భారత మహిళా క్రికెటర్ ఎవరు?
   1. అంజు జైన్ 2. జి.ఎస్. లక్ష్మి
   3. పూర్ణిమారావు 4. అంజుం చోప్రా
7. 'మహెర్ మునీర్' నాటకాన్ని రచించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధురాలు ఎవరు?
   1. మహాదేవి వర్మ
   2. బాలమణి అమ్మ
   3. సుభద్రాకుమారి చౌహాన్
   4. సరోజిని నాయుడు
8. గాంధీ గైర్హాజరీలో 1923లో నాగపూర్‌లో సత్యాగ్రహానికి నాయకత్వం వహించినది ఎవరు?
   1. లాలాలజపతిరాయ్
   2. బిపిన్ చంద్రపాల్
   3. చంద్రశేఖర్ ఆజాద్
   4. సర్దార్ వల్లభాయ్ పటేల్
9. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఏ భారతీయ విప్లవ కారురాలిని ప్రేమతో 'గాంధీ బురి' (వృద్ధ మహిళా గాంధీ) అని అంటారు?
   1. సుచేత కృపలానీ
   2. సావిత్రిబాయి పూలే
   3. అమ్ము స్వామినాథన్
   4. మాతంగని హజ్రా
10. ప్రతి సంవత్సరం జూలై 18న ఏ దినోత్సవంగా జరుపుకొంటారు?
    1. నేషనల్ థర్మల్ ఇంజినీర్ దినోత్సవం
    2. ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం
    3. జాతీయ డాక్టర్ల దినోత్సవం
    4. నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం
11. 'ఎవర్ గ్రీన్ టీ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పేరు పొందిన ప్రముఖ వ్యక్తి ఎవరు?
    1. రమా ప్రసాద్ గోయెంకా
    2. రాహుల్ బజాజ్
    3. బ్రిజ్ మోహన్ ఖైతాన్
    4. లక్ష్మీ మిట్టల్
12. ఈ-గవర్నెన్స్ పైన 22వ జాతీయ సదస్సు నేపథ్యం (థీమ్) ఏమిటి?
    1. డిజిటల్ ఇండియా: సక్సెస్ టు ఎక్సలెన్స్
    2. ఈ-గవర్నెన్స్ ఫ్రమ్ సిటిజన్స్ పర్‌స్పెక్టివ్
    3. టెక్నాలజీ ఫర్ ఆక్సిలరేటింగ్ డెవలప్‌మెంట్
    4. జి.ఎ.టి.ఎ.: గవర్నెన్స్ విత్ అకౌంటబులిటీ ట్రన్స్‌పరెన్సీ అండ్ ఇన్నోవేషన్
13. గన్‌పార్క్ ఎలా నిర్మించబడింది?
    1. తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నంగా
    2. పోలీసు అమరవీరుల కోసం పార్క్ హౌసింగ్ మెమోరియల్‌గా
    3. పోలీసు ప్రధాన కార్యాలయంగా
    4. గోల్కొండ ఆర్మీకి ప్రధాన కార్యాలయంగా
14. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మొదటి వార్షికోత్సవం ఎప్పుడు నిర్వహించారు?
    1. 2019, జూలై 1
    2. 2019, జూన్ 25
    3. 2018, జూలై 1
    4. 2017, జూన్ 25
15. 2019లో రామన్ మెగసెసె అవార్డు పొందిన భారతీయుడు ఎవరు?
    1. సంజీవ్ చతుర్వేది
    2. అరవింద్ కేజ్రీవాల్
    3. సోనమ్ వాంగ్ చక్
    4. రవీష్ కుమార్
16. బ్రిటిష్ వారిచే ఉరిశిక్ష విధింపబడ్డ అతి పిన్న వయస్కుడైన విప్లవకారుడు ఎవరు?
    1. భగత్‌సింగ్ 2. జతిన్ దాస్
    3. ప్రీతిలత 4. ఖుదీరామ్ బోస్
17. హిమాలయ ప్రాంతంలో చెట్లను అక్రమంగా నరకడాన్ని నివారించడానికి చిప్కో ఉద్యమాన్ని ప్రారంభించిన నాయకులు ఎవరు?
    1. మేధా పాట్కర్
    2. సుగథ కుమారి
    3. సుందర్ లాల్ బహుగుణ
    4. జాదవ్ పాయెంగ్
18. రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ ఇచ్చే ఫీల్డ్‌సర్చ్, అప్లికేషన్ న్యూ నార్మన్ బోర్లాగ్ అవార్డును పొందిన మొదటి భారతీయుడు ఎవరు?
    1. అదితి ముఖర్జీ
    2. సుభాష్ పాలేకర్
    3. డా.మంగిన వెంకటేశ్వరరావు
    4. డా.శ్రావణ్
19. లుడ్డి అనే ప్రముఖ నృత్య రూపకం ఏ రాష్ట్రానికి చెందినది?
    1. మహారాష్ట్ర 2. పంజాబ్
    3. బీహార్ 4. మణిపూర్
20. జీఎస్టీ పాలన అమలుకు అవసరమైన నిబంధనలు 2016లోని ఏ రాజ్యాంగ సవరణ చట్టంలో ఉన్నాయి?
    1. 101 2. 102
    3. 100 4. 103
21. \$ 100 బిలియన్ మార్కెట్ కాపిటలైజేషన్ (m-cap) మార్కును చేరుకున్న మొదటి భారతీయ కంపెనీ ఏది ?
    1. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్
    2. ఎయిర్ ఇండియా
    3. ఒ.ఎన్.జి.సి. 4. టి.సి.ఎస్.
22. షిప్కిలా పాస్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1. మధ్యప్రదేశ్
    2. హిమాచల్ ప్రదేశ్
    3. అరుణాచల్‌ప్రదేశ్ 4. ఉత్తరాఖండ్
23. 2019, జనవరిలో రాష్ట్రంలో బిగ్ క్యాట్ జనాభాను రక్షించడానికి ''సేవ్ టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్' ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన రాష్ట్రం ఏది?
    1. తెలంగాణ
    2. హిమాచల్ ప్రదేశ్
    3. మహారాష్ట్ర
    4. రాజస్థాన్
24. ఏ రకమైన లోపం కారణంగా వరి మొక్క పత్రాలు పసుపుపచ్చ రంగులోకి మారతాయి?
    1. కాపర్ 2. బోరాన్
    3. కాల్షియం 4. నైట్రోజన్
25. 1875లో మహ్మద్ ఆంగ్లో- ఓరియంటల్ కాలేజ్ (తరువాత అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంగా పిలువబడినది)ను స్థాపించినవారు ఎవరు?
    1. మీర్ ఉస్మాన్ అలీఖాన్
    2. ఆగా ఖాన్ III
    3. సయ్యద్ అహ్మద్ ఖాన్
    4. జమీర్ ఉద్దీన్ షా
26. భారత రాష్ట్రపతి కార్యాలయానికి ఎన్నిక కోసం రిటర్నింగ్ అధికారిగా ఎవరు నియమితులవుతారు?
    1. ప్రధాన న్యాయమూర్తి
    2. లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్
    3. ఉపరాష్ట్రపతి
    4. కంట్రోలర్, ఆడిటర్ జనరల్
27. ది హిస్టరీ ఆఫ్ హుమయూన్ : హుమయూన్ నామా పేరుతో ఆత్మకథను రాసినది ఎవరు?
    1. బేగం రొయెకా 2. బాబర్
    3. జహంగీర్ 4. గుల్బదాన్ బేగం
28. 2019లో గినియా అధ్యక్షుడిచే నేషనల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ గౌరవింపబడినవారు ఎవరు?
    1. రాజ్‌నాథ్ సింగ్
    2. రామ్‌నాథ్ కోవింద్
    3. నరేంద్రమోదీ
    4. ప్రణబ్ ముఖర్జీ
29. కేంద్ర మంత్రి వర్గం 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' స్కీమ్ రైతుల జాబితాని పొడిగించాలని ఏ తేదీన నిర్ణయించింది?
    1. 2019, జూన్ 31
    2. 2019, మే 30
    3. 2019, జూన్ 15
    4. 2019, మే 31
30. జ్ఞాన సరస్వతి ఆలయం తెలంగాణలో ఏ నది ఒడ్డున ఉంది?
    1. కృష్ణ 2. గోదావరి
    3. తుంగభద్ర 4. మూసి
31. భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్లో భారతదేశ అధికారిక భాషలు చేర్చబడి ఉన్నాయి?
    1. ఆరో షెడ్యూల్
    2. 12వ షెడ్యూల్
    3. ఎనిమిదో షెడ్యూల్
    4. 11వ షెడ్యూల్
32. భారతదేశంలో ఆదాయ పన్ను చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
    1. 1972, ఏప్రిల్ 1
    2. 1946, ఏప్రిల్ 1
    3. 1962, ఏప్రిల్ 1
    4. 1955, ఏప్రిల్ 1
33. 2009లో విజ్ఞానశాస్త్రం, సాంకేతికతకు అతను అందించిన సేవలకు గాను భారతదేశ రెండో అతిపెద్ద పౌర పురస్కారం పద్మవిభూషణ్ అందుకున్న అణుశాస్త్రవేత్త ఎవరు?
    1. రఘునాథ్ అనంత్ ముషేల్కర్
    2. అనీల్ కకోడ్కర్
    3. విజయ్ పాండురంగ భత్కల్
    4. పద్మనాభన్ బలరాం
34. ఆర్థిక, రాజకీయ, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి 2019 ఏప్రిల్‌లో ఘనాలోని అక్రలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) రీసెర్చ్ ల్యాబొరేటరీని ప్రారంభించింది?
    1. ఇన్‌స్టాగ్రామ్ 2. గూగుల్
    3. ఫైర్‌ఫాక్స్ 4. ఫేస్‌బుక్
35. 2019, ఆగస్టులో పరువు హత్యకు వ్యతిరేకంగా శాసనసభలో బిల్లుని ఆమోదించిన రాష్ట్రం ఏది?
    1. మహారాష్ట్ర 2. జమ్మూకశ్మీర్
    3. రాజస్థాన్ 4. కర్ణాటక
36. లెర్మా రోజో 64-ఎ, సోనోరా 63, సోనోరా 64 ఏ మొక్క రకాలు?
    1. వరి 2. మొక్కజొన్న
    3. చెరకు 4. గోధుమ
37. 2018లో ఐదు రోజుల 'ఇంటర్నేషనల్ వాటర్ కలర్ ఫెస్టివల్' ఏ నగరంలో జరిగింది?
    1. ఢిల్లీ 2. గురుగ్రామ్
    3. పుణె 4. రాంచీ
38. అంతర్జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు 4వ ఎడిషన్ నేపథ్యం (థీమ్) ఏమిటి?
    1. పరివర్తనం, సహకారం ద్వారా భేదాలను నిర్వహించడం
    2. మార్పు సవాళ్లు- వాల్యూ చెయిన్‌ను పునర్‌నిర్వచించడం
    3. లక్ష్యం 2020: పరిశుభ్ర, సురక్షిత, సుస్థిర సప్లయ్ చెయిన్
    4. 21వ శతాబ్దపు సుగంధ ద్రవ్య పరిశ్రమ-భేదించు లేదా భేదించబడదు
39. అలంపూర్ దేవాలయాలు ఏ రాజవంశానికి చెందినవి?
    1. చాళుక్య రాజవంశం
    2. విజయ నగర రాజవంశం
    3. కాకతీయ రాజవంశం
    4. శాతవాహన రాజవంశం
40. క్వీన్ విక్టోరియా ఆత్మకథను బెంగాలీలో ప్రచురించినవారు ఎవరు?
    1. జతీంద్ర మోహన్ సేన్ గుప్తా
    2. సుభాష్ చంద్రబోస్
    3. బిపిన్ చంద్రపాల్
    4. సురేంద్రనాథ్ బెనర్జీ
41. దేశంలో తొలి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నగరంగా గుర్తించిన ప్రదేశం?
    1) లక్నో 2) కాన్పూర్
    3) బెంగళూరు 4) హైదరాబాద్
42. 19వ అలీనోద్యమ దేశాల శిఖరాగ్ర సదస్సు 2024 ఎక్కడ జరిగింది?
    1) కంపాల 2) రియోడిజనీరో
    3) బెర్లిన్ 4) బెన్
43. 'వై భారత్ మ్యాటర్స్' అనే పుస్తక రచయిత ఎవరు?
    1) దీపా మాలిక్
    2) దినేశ్ సాప్రో
    3) ఎస్. జయశంకర్
    4) అమ్రిత్ మాథోర్
44. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 21
    2) నవంబర్ 21
    3) జనవరి 21 4) మే 21
45. NEET పరీక్ష పేపర్ లీకేజీపై నియమించిన విచారణ కమిటీకి చైర్మన్?
    1) రణదీప్ గులేరియా
    2) కె.రాధాకృష్ణన్
    3) బి.జె. రావ్
    4) ఆదిత్య మిట్టల్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3. 1 | 4. 2 |
| 5. 4 | 6. 2 | 7. 4 | 8. 4 |
| 9. 4 | 10. 4 | 11. 3 | 12. 1 |
| 13. 1 | 14. 3 | 15. 4 | 16. 4 |
| 17. 3 | 18. 1 | 19. 2 | 20. 1 |
| 21. 4 | 22. 2 | 23. 1 | 24. 4 |
| 25. 3 | 26. 2 | 27. 4 | 28. 2 |
| 29. 4 | 30. 2 | 31. 3 | 32. 3 |
| 33. 2 | 33. 2 | 35. 3 | 36. 4 |
| 37. 4 | 38. 2 | 39. 1 | 40. 3 |
| 41. 4 | 42. 1 | 43. 3 | 44. 1 |
| 45. 1 | | | |

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్